## క్లుప్తంగా

### నేడు విద్యుత్ సరాఫరా నిలిపివేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని బోటిమీదతండా విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని డాకుతండా, పొర్లగడ్డతండా, రాధానగర్‌తండాలలో గురువారం ఉదయం 8గంటల నుంచి 11గంటల వరకు విద్యుత్ సరాఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ శాఖ మండల ఏఈ దివ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

### టీజీఆర్‌జేసీ ఎంట్రెన్స్‌లో 246వ ర్యాంక్


జూలూరు గీతిక

భూదాన్‌పోచంపల్లి : మున్సిపాలిటీ పరిధిలోని ముక్తాపూర్‌కు చెందిన జూలూరు గీతిక బుధవారం ప్రకటించిన టీజీఆర్‌జేసీ ఎంట్రెన్స్ పరీక్ష ఫలితాలలో 96 మార్కులతో 246 ర్యాంకు సాధించింది. ఇటీవల ప్రకటించిన ఎస్సెస్సీ ఫలితాలలో 563 మార్కులు సాధించింది. టీజీఆర్‌జేసీలో ఉత్తమ ర్యాంకు సాధించిన గీతికను తల్లిదండ్రులు రాంచంద్రం, పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సత్యనారాయణ, నామని భాస్కర్ అభినందించారు.

### ఘనంగా బొడ్రాయి పండుగ

ఆలేరురూరల్ : మండలంలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో బొడ్రాయి పండుగను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వడ్ల నవ్యశోభన్‌బాబు, కనకయ్య, మహేందర్, నర్సయ్య, సోమయ్య, అయిలయ్య పాల్గొన్నారు.

### ఆర్థికసాయం అందజేత


నగదు అందజేస్తున్న పూర్వవిద్యార్థులు

మోత్కూరు : మండలంలోని దాచారం గ్రామానికి చెందిన నాగపురి శ్రీను ఇటీవల మృతి చెందాడు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2023–24 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం మృతుడు కుటుంబాన్ని పరామర్శించి రూ.33 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో పలువురు పూర్వ విద్యార్థులు ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని గాంధీనగర్‌కు చెందిన చిన్నారి చేరాల హిందుజా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. బుధవారం పోచంపల్లిలోని బోధిధర్మ యోగా అండ్ హెల్త్ అసోసియేషన్ సభ్యులు చిన్నారి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు సీత భాస్కర్, కొయ్యడ సంధ్య, చింతల రామకృష్ణ, విడెం రామనాథం, చింతకింది కిరణ్, కేమ విష్ణుమూర్తి, సీత కృష్ణ, మల్లేశ్, కడవేరు శేఖర్, లింగస్వామి, రాజశేఖర్, రత్నం, రాజు, పరమేశ్, జింకల యాదగిరి, చేరాల లింగస్వామి, కృష్ణ, ఐలయ్య పాల్గొన్నారు.

### చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

భువనగిరిటౌన్ : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాసికంటి లక్ష్మీనరసయ్య డిమాండ్ చేశారు. బుధవారం భువనగిరిలో ఆ సంఘం ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 26 హైదరాబాద్‌లో హిమాయత్ నగర్ మగ్గం భవన్ చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసినటట్లు తెలిపారు. ఈ సమావేశంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, జిల్లా అధ్యక్షులు కస్తూరి భిక్షపతి, కూరపాటి అంజయ్య, అంబటి యాదగిరి, ఎలగందుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

### జలగం జనార్దన్ వర్ధంతి

భూదాన్‌పోచంపల్లి : న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకుడు జలగం జనార్దన్ ఆశయసాధనకు కృషిచేయాలని ప్రగతిశీల యువజన సంఘం పట్టణ కార్యదర్శి పగడాల శివ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలో జలగం జనార్దన్ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు నర్సింహ, గోరుకంటి ముత్యాలు, సుధాకర్, సతీష్ పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రంలో పందుల బెడద


ధాన్యం తింటున్న పందులు

బొమ్మలరామారం : మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో ఆరుగాలం కష్టించి పండించిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. వర్షానికి ధాన్యం తడవకుండా కప్పిన టార్పాలిన్లను సైతం చింపుతున్నాయని పలువురు రైతులు వాపోతున్నారు. కొనుగోలు కేంద్రంలోకి పందులు రాకుండా నిర్వాహకులు చర్య తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

## ప్రమాదకరంగా కల్వర్టు


పెద్దగూడెం- పిలాయిపల్లి మధ్యలో గల కల్వర్టుపై ఏర్పడిన గుంతల్లో నిలిచిన నీరు

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పెద్దగూడెం – పిలాయిపల్లి వెళ్లే మార్గమధ్యలో వెళ్లే రోడ్డులో కల్వర్టు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. జూలూరు, అలీనగర్, పెద్దగూడెం, పిలాయిపల్లి గ్రామాల ప్రజలు ఇదే మార్గం గుండా వెళ్తుంటారు. నిత్యం వాహనాలతో రద్దీగా ఉంటుంది. అయితే ఎగువనున్న పంటపొలాల నుంచి నీరు వచ్చి కల్వర్టు సమీపంలోని రోడ్డుపైన నిలుస్తుంది. దీంతో రోడ్డంతా గుంతలమయంగా మారింది. కల్వర్టుకు ఇరువైపులా ఇరువైపులా రక్షణ గోడలు కూడా లేకపోవడంతో ఈ రోడ్డుపై ప్రయాణమంటేనే వాహనదారులు హడలెత్తి పోతున్నారు. రాత్రివేళలో నీటితో నిండిన గుంతలు గమనించక వాహనదారులు ప్రమాదాలకు బారిన పడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

## నిర్మాణం పూర్తికాకుండానే శిథిలావస్థకు..


నిర్మాణంలో ఉండగానే శిథిలావస్థకు చేరిన స్త్రీ శక్తి భవనం

తుర్కపల్లి: కాంట్రాక్టర్ నిర్లక్ష్యం.. అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా మండలంలోని మాదాపురంలో 2016లో చేపట్టిన స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులు ఇంకా పూర్తి కాలేదు. గ్రామంలో స్త్రీ శక్తి భవన నిర్మాణానికి పంచాయతీరాజ్ విభాగం, జిల్లా పరిషత్ జనరల్ ఫండ్ నిధుల నుంచి 2016లో రూ. 3లక్షలు మంజూరయ్యాయి. దీంతో అదే సంవత్సరంలో భవనం నిర్మాణ పనులు ప్రారంభించారు. పిల్లర్లు, గోడల నిర్మాణాలు పూర్తి చేసి కిటికీలు, దర్వాజలు అమర్చారు. స్లాబ్ వేయాల్సి ఉంది. అయితే కొన్నేళ్లుగా పనులు నిలిచిపోయాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకూ.. ఈ భవనం నిర్లక్ష్యం నీడలో మరుగునపడిపోయింది. చుట్టు పిచ్చి మొక్కలు పెరిగి కనిపించకుండా పోతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. లక్షల రూపాయలు ప్రజా ధనంతో చేపట్టిన భవనం పూర్తికాకుండానే శిథిలావస్థకు చేరుకుంటుంది.

## హనుమాన్ జయంతి ఉత్సవాలు ప్రారంభం


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీపెరుమాండ్ల ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమ య్యాయి. వేడుకల్లో భాగంగా తొలిరోజు ధ్వజారోహణం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మూల శ్వేతప్రియాంక సుధీర్ కుమార్, ఆలయ కమిటీ అధ్యక్షుడు ఉప్పు ఆంజనేయులు, ప్రధానకార్యదర్శి పోలోజు శ్రీనివాస్‌చారి, ప్రతినిధులు ముత్యాల సత్తిరెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, గోశిక భిక్షపతి, సామిడి రాఘవరెడ్డి, అన్నెమోని చంద్రయ్య, కొలను రామదాసు, ముత్యాల మోహన్‌రెడ్డి, పోలోజు శ్రీనివాస్‌చారి పాల్గొన్నారు.

**హనుమాన్ జయంతోత్సవాలకు ఏర్పాట్లు**

రామన్నపేట : మండలకేంద్రంతో పాటు వెల్లంకి, సిరిపురం, దుబ్బాక, ఇంద్రపాలనగరం, బోగారం గ్రామాల్లో శ్రీ ఆంజనేయస్వామి ఆలయాల్లో హనుమాన్ జయంతి ఉత్సవాలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. దేవాలయాలను విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించారు.

# మాజీ ప్రధాని రాజీవ్ గాంధీకి ఘన నివాళి


భూదాన్‌పోచంపల్లి : రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు


మోత్కూరులో..


రామన్నపేట : రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గ్యార సందీప్ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి గునిగంటి వెంకటేశ్, ఉపాధ్యక్షుడు వంగూరి పాండు, నాయకులు మోటె రాజు, కుక్క కుమార్, మోటె మహేశ్, కుక్క అరుణ్, జయసూర్య, భాను, నవీన్, మహేశ్, భాను, చేరాల మహేశ్, వంశీ, సన్నీ, నరేశ్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు డాక్టర్ గుర్రం లక్ష్మీనర్సింహ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, కారుపోతుల వెంకన్న, మలిపెద్ది మల్లారెడ్డి, బుషిపాక రమేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సుంకిశాల అనిల్, మార్కెట్ డైరెక్టర్ సమీర్, తండ సత్తయ్య, పల్లపు సమ్మయ్య, గుండు శ్రీను, అన్నెపు నర్సింహ్మ, గుండ రాములు పాల్గొన్నారు.

రామన్నపేట : రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లో బుధవారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. రామన్నపే ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పున్న నారసింహ, మాజీ ఎంపీటీసీలు వనం హర్షినీచంద్రశేఖర్, ఎండీ రెహాన్, తాటిపాముల శేఖర్, వనం నర్సింహ, గ్రామశాఖల అధ్యక్షులు ఎండీ జమీరొద్దీన్, అయిటిపాముల పెద్దులు, జినుకల ప్రభాకర్, పోచబోయిన పరమేష్, గంజి భాస్కర్, నాజర్, అబ్రహం, శంకరయ్య, సురేందర్, ఎండీ అక్రం, గురుకు శివ, కోట సుధాకర్, పున్న అమరేందర్, ప్రసాద్, లెంకల ప్రవీన్, అనంతకుమార్, ఉదయ్, గోవర్ధన్, లింగస్వామి, నజీర్, మల్లేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ వర్ధంతిని బుధవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాశం వినోద, పీఏసీఎస్ డైరెక్టర్ నోముల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, బత్తిని ఉప్పలయ్య, కట్టెకోల హన్మంతు గౌడ్, పైళ్ల దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని రామలింగంపల్లి గ్రామంలో బుధవారం కాంగ్రెస్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో భువనగిరి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బైసు రాజేష్, మండల అధ్యక్షుడు సింగిర్తి మల్లేష్, మాజీ సర్పంచ్ యంజాల కళ సత్యనారయణ, మాజీ ఎంపీటీసీ యంజాల సత్యనారాయణ, నాయకులు ముని నరేందర్ రెడ్డి, గోర్ల రవీందర్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో బుధవారం దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొంతం మోహన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ భాస్కరుణి రఘునాథరాజు, భూమండ్ల శ్రీనివాస్, బుగ్గ కొమురయ్య, తండ పాండురంగయ్య, వంగాల మల్లేష్, బొట్ల కవిత తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ వర్ధంతిని బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మనగోటి జోజి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకుడు ఇటికాల చిరంజీవి, పాశం సత్యనారాయణ, డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, చిత్తలూరి సోమన్న, చిప్పలపల్లి బాలు, బోడ యాదగిరి, దప్పు వెంకన్న, మందుల సోమన్న, మహేందర్, పవన్, పులపెల్లి రాజశేఖర్ రెడ్డి, మధు, అరుణ్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, ఉలిపే మల్లేశం, బత్తిని సహదేవ, చెరకు శివ్వయ్య, కంకల కిష్టయ్య, చిలుగూరి సత్తిరెడ్డి, రేఖల ప్రభాకర్, కాసుల వెంకన్న, బత్తిని వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో రాజీవ్ యూత్ ఆధ్వర్యంలో దివంగత మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ వర్ధంతిని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక బస్టాండ్ వద్ద పులిహోర పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, కాంగ్రెస్ మునుగోడు సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్‌చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య, మాజీ వైస్ఎంపీపీ ఉప్పు భద్రయ్య, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సుర్వి నర్సింహ్మ, బోయ దేవేందర్ నాయకులు గుండు మల్లయ్య పాల్గొన్నారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించాలి


భువనగిరి: మాట్లాడుతున్న గోపాల్

భువనగిరి : రైతులు సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ అన్నారు. బుధవారం మండలంలోని అనాజీపురం గ్రామంలో నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రైతులు రసాయన ఎరువులను తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. భూసారం, పండించే పంటను బట్టి ఎరువులను వాడాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ అనిల్‌కుమార్ మంతపురి యాదగిరి, ఉద్యానశాఖ మండల అధికారి మాధవి, భూగర్భ నీటి విభాగం ఇంజనీర్ అశ్విత్, ఏఈఓ ప్రసన్న, మాజీ సర్పంచ్ సర్పంచ్ ఏదునూరి ప్రేమలత మల్లేశం, అభ్యుదయ రైతులు సద్దారెడ్డి, మల్లయ్య, గ్రామ కార్యదర్శి స్వాతి, రైతులు పాల్గొన్నారు.

**సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలి**

బొమ్మలరామారం : పంటల సాగులో ఆధునిక పద్ధతులు పాటించాలని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు శకుంతల దేవి, తేజశ్విని, ఉపేందర్ రెడ్డి, శ్వేత, లక్ష్మీపూజ, భారతి అన్నారు. మండలంలోని రంగాపూర్, బొమ్మలరామారం, మేడిపల్లి గ్రామాల్లో బుధవారం నిర్వహించిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. సేంద్రియ వ్యవసాయం, సాగునీరు ఆదా, ఎరువుల యాజమాన్యం, పంట మార్పిడి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం వ్యవసాయ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ శాంతి నిర్మల, పీఏసీఎస్ గూడె చైర్మన్ బాల్ నర్సింహ, ఏఓ దుర్గేశ్వరి, ఏఈవోలు వెంకటేష్, మౌనిక రెడ్డి, వెంకట లక్ష్మి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**పంట మార్పిడితో అధిక దిగుబడులు**

తుర్కపల్లి : పంట మార్పిడితో అధిక దిగుబడి సాధించొచ్చని ఉద్యాన శాస్త్ర విభాగం సహాయ ఆచార్యులు డాక్టర్ కె.చైతన్య అన్నారు. మండలంలోని గొల్లగూడం గ్రామంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంటల మార్పిడి విధానంతో నేలసారం పరిరక్షించబడుతుందన్నారు. వ్యవసాయ సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రూపొందించిన కరపత్రాన్ని ఆవిష్కరించి రైతులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాస్త్ర వేత్తలు రమ్యశ్రీ, శశిదర్, ప్రణతి, రాజ్‌గురు, ఎంఏఈ ఉమాశ్రీ, ఏఈ దివ్య, జేస్సిక, రైతులు శోభ, రాజిరెడ్డి, క్రిష్ణ, మంజుల, కొమరమ్మ, దేవి, మౌనిక, కరుణకార్ పాల్గొన్నారు.

**సాగులో యూరియా వాడకాన్ని తగ్గించాలి**

భూదాన్‌పోచంపల్లి : మూసీ పరివాహకంలోని రైతులు సాగులో యూరియా పాస్ఫరస్ వాడకాన్ని తగ్గించాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు డాక్టర్ రాజయ్య, డాక్టర్ మల్లయ్య అన్నారు. బుధవారం మండలంలోని పెద్దగూడెం, జూలూరు గ్రామాల్లో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక యాంత్రీకరణ పద్ధతులు, రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులు, పచ్చిరొట్ట ఎరువుల వినియోగం, పంటల మార్పిడి, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మన్నె పద్మారెడ్డి, పక్కీరు ఇందిర సుధాకర్‌రెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, కందాడి యాదిరెడ్డి, పిట్ట రాంరెడ్డి, ఏఈఓ శ్వేత, వ్యవసాయకళాశాల విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

## జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకోవాలి



మాట్లాడుతున్న మేడబోయిన మమత

చౌటుప్పల్ : జాతీయ విద్యా విధానాన్ని ఉపసంహరించుకుని శాస్త్రీయ విద్యా విధానాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జాతీయ కమిటీ సభ్యురాలు మేడబోయిన మమత డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో బుధవారం జరిగిన ఎస్ఎఫ్ఐ జిల్లా స్థాయి శిక్షణ తరగతులలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేంద్రం తీరుతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. యువతకు, విద్యార్థులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలన్నారు. కార్యక్రమంలో జేవీవీ నాయకుడు రమేష్, పీఎస్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అవ్వారు గోవర్ధన్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చింతల శివ, లావుడియా రాజు,డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు పల్లె మదుకృష్ణ, ఈర్లపల్లి ముత్యాలు, వేముల నాగరాజు, తీగుళ్ల శ్రీనివాస్, శివకుమార్, మోహన్, పట్టల ఉదయ్, నరేందర్, రాజు, నర్సింహ్మ, వరుణ్, నందు, శివ, కార్తీక్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి దరఖాస్తుల స్వీకరణ


ఆత్మకూరు(ఎం) : నామినేషన్లు స్వీకరిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి నాయకుల నుంచి డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వీరసరుపు యాదగిరి పాటు ఏఐసీసీ పరిశీలకులు వరంగల్ మాజీ జెడ్పీ చైర్మన్ దస్‌వంతి, పులి అనిల్ సమక్షంలో నామినేషన్లను స్వీకరించారు. మొత్తం ఏడు నామినేషన్లు దాఖలైనట్లు వారు తెలిపారు. అధ్యక్ష పదవికి నామినేషన్లు దాఖలు చేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డితో పాటు మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంతరెడ్డి, మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, బత్తిని ఉప్పలయ్య, ఎర్ర లింగారెడ్డి, అంజయ్య ఉన్నారు.

**గుండాలలో 19 నామినామేన్లు..**

గుండాల : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష పదవికి బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దరఖాస్తులను స్వీకరించారు. బ్లాక్ కాంగ్రెస్ పదవికి మూడు దరఖాస్తులు వచ్చాయని మండల కాంగ్రెస్ అధ్యక్ష పదవికి మొత్తం 19 దరఖాస్తులు వచ్చినట్లు మండల పరిశీలకులు పులి అనిల్‌కుమార్, ధన్వంతరి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఎండి.షర్ఫొద్దిన్, డి.కృష్ణారెడ్డి, ఇమ్మడి దశరథ గుప్తా, దార సైదులు, బండారు వెంకటేష్, కొర్న నరేష్, దేవరబోయిన అయిలయ్య, సంగి వేణుగోపాల్, కె.రవికుమార్, వెల్లంకి సోమనర్సింహ్మారెడ్డి, అన్నెపర్తి యాదగిరి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

- కలెక్టర్ హనుమంతరావు


మాట్లాడుతున్న కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచాలని కలెక్టర్ హనుమంతరావు అన్నారు. పట్టణంలోని బీచ్ మహల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో జరుగుతున్న ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడారు. విద్యార్థులకు అర్థమ య్యే విధంగా బోధించి వారి జీవితాల్లో వెలుగు నింపాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా ఉన్నత స్థాయి వెళ్లి పేదరికం లేకుండా పోతుందన్నారు. లౌడ్‌రీడ్ ద్వారా పాఠాలు చెప్పి ఒక్కటికి రెండు సార్లు వ్రాయించాలన్నారు. వెనుకబడిన విద్యార్థుల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి : ఏసీపీ


మాట్లాడుతున్న ఏసీపీ రమేష్ కుమార్

యాదగిరిగుట్ట : పట్టణంలోని ప్రతి లాడ్జీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు వచ్చిన వ్యక్తుల ఆధార్ కార్డు జీరాక్స్‌లను ఖచ్చితంగా తీసుకోవాలని ఏసీపీ రమేష్ కుమార్ సూచించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీఐ బి.భాస్కర్ అధ్యక్షతన లాడ్జీల నిర్వాహకులతో ఏర్పాటు చేసి సమావేశంలో ఆయన మాట్లాడారు. లాడ్జీల్లో అసాంఘిక కార్యకలాపాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లాడ్జీల్లో బస చేసేందుకు వచ్చిన వ్యక్తుల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో సీఐ బి.భాస్కర్, ఎస్సైలు అనిల్ కుమార్, సుధాకర్, కృష్ణస్వామి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మోత్కూరులో తిరంగా యాత్ర


జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

మోత్కూరు : ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొన్న భారత త్రివిధ దళాలకు అభినందనలు తెలుపుతూ తిరంగా యాత్ర కన్వీనర్ చాడ మంజుల ఆధ్వర్యంలో బుధవారం జాతీయ జెండాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కోశాధికారి గుజ్జ సోమనర్సయ్య, మండల అధ్యక్షుడు గూదె మధుసూదన్ యాదవ్, గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, సజ్జనం మనోహర్, మరాటి విజయ లక్ష్మి, ఉషారాణి, తిరుమలేష్, టంగుటూరి వెంకన్న, మొగుళ్లపల్లి సోమయ్య, కందుకూరి ప్రకాష్, ఎడ్ల రాము పాల్గొన్నారు.

## జీలుగ సాగుతో లాభాలు అధికం


జీలుగ విత్తన బస్తాలను పంపిణీ చేస్తున్న సింగిల్ విండో చైర్మన్, ఏఓ

చౌటుప్పల్ : జీలుగ సాగుతో లాభాలు అధికంగా ఉంటాయని సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మండల వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు అన్నారు. పట్టణ కేంద్రంలోని సింగిల్‌విండో కార్యాలయంలో బుధవారం రైతులకు జీలుగ విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పచ్చిరొట్ట భూమికి ఎరువుగా పనిచేస్తుందన్నారు. ప్రస్తుతం మొదటి దఫాలో 166బ్యాగుల విత్తనాలు వస్తాయని తెలిపారు. రైతులు భూసారాన్ని పెంచుకునేందుకు జీలుగ విత్తనాలు పొలాల్లో వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో వైస్‌చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, సంఘం సీఈవో ఎరుకల రమేష్, మార్కెట్ డైరెక్టర్ సప్పిడి సంజీవ రెడ్డి, రైతులు రఘునందన్‌రెడ్డి, యుద్ధంరెడ్డి, మల్లారెడ్డి, స్వామి, వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌కు వినతి

ఆలేరు : పెన్షన్‌దారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ ఆంజనేయులుకు వినతిపత్రం అందజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు ఉన్నారు.

## మారిన విద్యుత్ అధికారుల ఫోన్ నంబర్లు

భువనగిరి : యాదాద్రిభువనగిరి జిల్లా సర్కిల్ విద్యుత్ శాఖ అధికారుల ఫోన్ నంబర్లు మారాయి. ఎస్ఈ స్థాయి నుంచి ఏఈ స్థాయి వరకు నూతన నంబర్లను కేటాయించారు.

| హోదా | ఫోన్ నంబర్ |
|---|---|
| ఎస్ఈ | 8712471766 |
| డీఈ(భువనగిరి) | 8712471794 |
| ఏడీఈ(ఆలేరు) | 8712471795 |
| ఏడీఈ(భువనగిరి) | 8712471796 |
| ఏడీఈ(బీబీనగర్) | 8712471797 |
| ఏడీఈ(మోత్కూర్) | 8712471798 |
| ఏఈ(ఆలేరు) | 8712471801 |
| ఏఈ(ఆత్మకూర్-మోత్కూర్) | 8712471802 |
| ఏఈ(బొమ్మలరామారం) | 8712471803 |
| ఏఈ(భువనగిరిరూరల్) | 8712471804 |
| ఏఈ(భువనగిరిటౌన్) | 8712471805 |
| ఏఈ(బీబీనగర్) | 8712471806 |
| ఏఈ(గుండాల) | 8712471807 |
| ఏఈ(ఎం.తుర్కపల్లి) | 8712471808 |
| ఏఈ(మోటకొండూరు) | 8712471809 |
| ఏఈ(మోత్కూర్) | 8712471810 |
| ఏఈ(రాజాపేట) | 8712471811 |
| ఏఈ(యాదగిరిగుట్ట) | 8712471812 |
| ఏఈ(భువనగిరి) | 8712471813 |
| డీఈ(చౌటుప్పల్) | 8712472004 |
| ఏడీఈ(చౌటుప్పల్) | 8712472005 |
| ఏడీఈ(రామన్నపేట) | 8712472006 |
| ఏఈ(రామన్నపేట) | 8712472016 |
| ఏఈ(చౌటుప్పల్) | 8712472017 |
| ఏఈ(నారాయణపూర్) | 8712472018 |
| ఏఈ(వలిగొండ) | 8712472019 |
| ఏఈ(పోచంపల్లి) | 8712472021 |